## క్లుప్తంగా

### 9న పుల్లారెడ్డి వర్ధంతి సభ




కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

**భానుపురి :** అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 9న పుల్లారెడ్డి 40వ వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య తెలిపారు. సోమవారం స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో వర్ధంతి సభ పోస్టర్లను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, సహాయ కార్యదర్శి దేశోజు మధు, నాయకులు సామ నర్సిరెడ్డి, పెద్దింటి అశోక్ రెడ్డి, వి.లింగయ్య పాల్గొన్నారు.

### టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఒగ్గు దేవయ్య



దేవయ్యకు నియామకపత్రం అందజేస్తున్న గౌరవ అధ్యక్షుడు కొండగడుపుల సూరయ్య

**పెన్‌పహాడ్ :** టీఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఒగ్గు దేవయ్యను నియమించినట్లు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొండగడుపుల సూరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాషపంగు సత్యం, జిల్లా అధ్యక్షుడు కత్తి ఉపేందర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కత్తి రవీందర్, జిల్లా కార్యదర్శి మామిడి సైదులు, రాష్ట్ర నాయకులు ఒగ్గు వెంకన్న, ఒగ్గు రాజు, మీసాల సోమయ్య, వెంకన్న, నాగరాజు, చిన్న రాములు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**మద్దిరాల :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, నాయకులు సూరారపు మల్లేష్, గంటా జలేందర్, పాల్వాయి రాములు తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్రవాహనం పైనుంచి పడి వ్యక్తి మృతి

- కోతులు అడ్డు రావడంతో ప్రమాదం
- మృతుడు ఉండ్రుగొండ వాసి

**ఖమ్మంరూరల్ :** ఖమ్మం జిల్లా రూరల్ మండలంలోని తరుణీ హట్ సమీపాన ద్విచక్రవాహనం పైనుంచి పడిన వ్యక్తి మృతిచెందాడు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం ఉండ్రుగొండకు చెందిన కైరోజు వైకుంఠాచారి(44) తన భార్య ఈశ్వరమ్మతో కలిసి ఆదివారం ఏదులాపురంలో జరుగుతున్న ఫంక్షన్‌కు బయలుదేరాడు. ఈక్రమంలో తరుణీ హట్ వద్ద కోతుల గుంపు అడ్డురావడంతో సడెన్ బ్రేక్ వేయగా ఇద్దరూ బైక్ పైనుంచి ఎగిరి కింద పడ్డారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వైకుంఠాచారిని ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని సీఐ ముష్క రాజు తెలిపారు.

### కుటుంబాల గుర్తింపు సర్వే

**అర్వపల్లి :** సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీల్లో ఎన్యూమరేటర్లు కుటుంబాల గుర్తింపు కార్యక్రమం చేపడుతున్నారు. సోమవారం అన్ని గ్రామాల్లో 98 మంది ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి కుటుంబాలను గుర్తించి ఇళ్లకు స్టిక్కర్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నెల 6 నుంచి ఇంటింటి సర్వే మొదలవుతుందని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు.

### కొనుగోలు కేంద్రం పరిశీలన

**పెన్‌పహాడ్ :** రైతులు కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తహసీల్దార్ లాలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి నిర్వాహకులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పేర్ల గీత, చంద్రకళ, లలిత తదితరులు పాల్గొన్నారు.



సింగారెడ్డిపాలెంలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ లాలు

## • కార్తీక సోమవారం పూజలు



సూర్యాపేట రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



పేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆకాశదీపం వెలిగిస్తూ..



సూర్యాపేటలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో శివుడు





రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి పూజలో పాల్గొన్న మహిళలు



ఆత్మకూర్ (ఎస్) : ఏనుబాములలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో..



అర్వపల్లి : శ్రీయోగానంద లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో దీపోత్సవం..

## కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలి




మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

**చివ్వెంల :** ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల 8వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా ఇంతవరకు కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సమస్యలను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. అనంతరం సీపీఎం సీనియర్ నాయకుడు పారెపల్లి వెంకట్రావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు వల్లపుదాసు జానయ్య, ఇట్టమళ్ల స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బచ్చలకూరి రాంచరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టపల్లి సైదులు యాదవ్, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, కలగాని సోమయ్య సులేమాన్, దుర్గయ్య, ఎసోబ్, భిక్షం పాల్గొన్నారు.

## పేదలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుంది

**తుంగతుర్తి :** పేదలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పెన్షనర్ల భవనంలో ఏర్పాటు చేసిన సీపీఎం 8వ మండల మహాసభలో పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూనే, సమసమాజ స్థాపనకు ఉద్యమించాలని అన్నారు. సీపీఎం అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,




మాట్లాడుతున్న మల్లు నాగార్జునరెడ్డి

కోట గోపి, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, శ్రీనివాస్, తాటి విజయమ్మ, పల్లా సుదర్శన్, ఓరుగంటి అంతయ్య, విష్ణుమూర్తి, ఎల్లయ్య, ఎల్లయ్య, యాదగిరి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డిని గెలిపించాలి



అనంతారంలో ప్రచారం చేస్తున్న నాయకులు

**తిరుమలగిరి :** వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య కోరారు. సోమవారం తిరుమలగిరి, అనంతారం మోడల్ స్కూల్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.సంజీవ్‌కుమార్, దామర శ్రీనివాసులు, ఎం.సోంబాబు, వెంకటయ్య, ఎస్.సోమయ్య, కె.వెంకటయ్య, సీహెచ్.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి :** వరంగల్ – ఖమ్మం– నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలల్లో సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య మాట్లాడారు. విద్యారంగం బాగు కోసం నిరంతరం తపించే వ్యక్తి నర్సిరెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నన్నబోయిన సోమయ్య, వెంకటయ్య, మల్లెపాక రవీందర్, గోపయ్య, నాగయ్య, దేవరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిరపలో యాజమాన్య పద్ధతులపై అవగాహన

**తుంగతుర్తి :** రైతులు మిరప తోటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని కృషి విజ్ఞాన కేంద్రం, కేవీకే శాస్త్రవేత్త సీహెచ్ నరేష్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని రావుపల్లి ఎక్స్‌రోడ్డుతండాలో మిరపతోటలను పరిశీలించారు. పంటకు ఆశించే చీడపీడల నివారణ, సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారి వి.ప్రణీత, రైతులు భూక్య శంకర్, గుగులోతు బాలాజీ, గుగులోతు హేమ, భాస్కర్, బాణోతు యాకూబ్, రవీందర్, శ్రీను పాల్గొన్నారు.



మిరపతోటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

## వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులు చేపట్టాలి



తుంగతుర్తిలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**తుంగతుర్తి :** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిలిచిపోయిన వంద పడకల ఆస్పత్రి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆస్పత్రి ఎదుట మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఆస్పత్రి నిర్మాణ పనులు ఆగి 8 నెలలు అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, నాగయ్య, భిక్షం, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులపై సమీక్ష

**అర్వపల్లి :** గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఇప్పటి వరకు చేపట్టిన పనులు, చేపట్టబోయే పనులపై చర్చించారు. అనంతరం జాజిరెడ్డిగూడెంలో ఇంటింటి సర్వేను, నర్సరీలను పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు నర్సింహరాజు, శిల్పిక,



సమావేశంలో పాల్గొన్న ఎంపీడీఓ, తదితరులు

ఏపీఓ ఉపేందర్, ఈసీ నగేష్, పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య, టీఏలు యాదమ్మ, నాగమణి, దీపిక, సీఓ సుధీర్‌రెడ్డి, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

**అర్వపల్లి :** ప్రజాస్వామ్యానికి ఓటే వజ్రాయుధమని ఏపీయూఎస్, టీపీయూఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు తీకుళ్ల సాయిరెడ్డి అన్నారు. సోమవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. నల్లగొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదుకు ఈనెల 6తో గడువు ముగుస్తుందని చెప్పారు. అర్హులైన ఉపాధ్యాయులు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జాతీయవాదులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

### పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**అర్వపల్లి :** పాడిరైతులు పశువులకు ముందస్తుగా టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. తిమ్మాపురంస్టేజీ, జ్యోతులనగర్‌లలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నల్ల, తెల్ల పశువులకు టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ కేఎస్ఎస్. పద్మ, యాకయ్య, ఓఎస్ మధుసూదన్, గోపాలమిత్ర ఆల్దాస్ లింగయ్య, రైతులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి మంత్రి, ఎమ్మెల్యే చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి



ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే సామేల్

**నూతనకల్ :** నిరుపేద కుటుంబానికి చెందిన పేద విద్యార్థుల విద్యాభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే సామేల్ అన్నారు. మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన దంతాల అనూష నీట్ 2024లో ఎంబీబీఎస్ సీటు సాధించింది. అయితే విద్యాభ్యాసం కోసం ఫీజులు కట్టలేని నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో మంత్రి, ఎమ్మెల్యేలు స్పందించారు. సోమవారం హైదరాబాద్‌లో మంత్రి రూ.లక్ష, ఎమ్మెల్యే రూ.లక్ష చొప్పున అనూషకు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి, ఎమ్మెల్యేలకు అనూష, తండ్రి ఎల్లయ్య, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు మార్తా కృష్ణమూర్తి, లింగాల రామచంద్రు, మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, పసుల రవియాదవ్, గుర్రం విజయ్, లింగాల సత్తెయ్య, ఇరుగు శ్రీరాములు, పాషా, దంతాల ఇద్దప్ప, మద్దిరాల శంకర్, ధర్మారపు మధుసూదన్, దంతాల ఉప్పలయ్య పాల్గొన్నారు.

## 'సాక్షి' స్పెల్ బీ పరీక్షకు విశేష స్పందన



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో స్పెల్ బీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు



కోదాడలోని జయ పాఠశాలలో..

**సూర్యాపేట టౌన్ :** సాక్షి స్పెల్ బీ పరీక్షకు విశేష స్పందన లభించింది. సోమవారం సాక్షి మీడియా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో, కోదాడలోని జయ పాఠశాలలో విద్యార్థులకు సాక్షి స్పెల్ బీ పరీక్ష నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా హాజరై పరీక్ష రాశారు. కేటగిరి 3, కేటగిరి 4 విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. కేటగిరి 3లో 5, 6, 7వ తరగతి విద్యార్థులు, కేటగిరి 4లో 8, 9, 10వ తరగతికి చెందిన విద్యార్థులు పరీక్ష రాశారు. జిల్లా కేంద్రంలో మొత్తం 250 మంది పరీక్ష రాశారు. నెహ్రూనగర్ బ్రాంచ్‌లో 150మంది, 60ఫీట్ల రోడ్డులోని బ్రాంచిలో 69మంది, శ్రీరాంనగర్ బ్రాంచిలో 31 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. అలాగే కోదాడలో 37 మంది పరీక్ష రాశారు. కార్యక్రమంలో జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, యాడ్స్ అసిస్టెంట్ ఆఫీసర్ వేములకొండ జానయ్య, సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ అనమాల యాకయ్య, టౌన్ రిపోర్టర్ మాదగాని వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక సమస్య పరిష్కరించాలని వినతి

**నాగారం :** ఇసుక సమస్యను పరిష్కరించి, ప్రజలకు ఇసుక లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల మల్లయ్య మాట్లాడారు. ఇసుక సరఫరా నిలిపివేయడంతో ఇళ్లు, రోడ్లు తదితర నిర్మాణాలు ఆగి కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉచితంగా ఇసుకను అందిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం వివిధ రకాల ఆంక్షలతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఇసుక అందకుండా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి సోమనర్సయ్య, మల్లేపాక



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు

సోమయ్య, బొజ్జ గోపాల్, మామిడి కిష్టయ్య, కందుకూరి అంజయ్య, అనిల్, ఉప్పలయ్య, బుచ్చయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తా



తాటిపాములలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్



పూలే, అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు సామేల్, వీరేశం

- ఎమ్మెల్యే మందుల సామేల్

**తిరుమలగిరి :** తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. సోమవారం తాటిపాముల గ్రామంలో రూ.60 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామంలో అవసరమైన అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో తాటిపాముల గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని, రూ.2 లక్షల రుణ మాఫీ చేసిందని అన్నారు. తిరుమలగిరిలో గత 30 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైందని తెలిపారు. తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణం పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ బాబురావు, ఏఈ మహేష్, ఎంపీడీఓ లాజర్, ఎంపీఓ భీమ్‌సింగ్, పార్టీ నాయకులు నరేష్, వీరేష్, కృష్ణ, యాదగిరి, నర్సయ్య, సుదర్శన్, కిషన్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సారెస్పీ కాల్వకు బీఎస్ రెడ్డి పేరు పెట్టాలి**

ఎస్సారెస్పీ కాల్వకు భీంరెడ్డి నర్సింహారెడ్డి పేరు పెట్టాలని తిరుమలగిరికి చెందిన పలువురు నాయకులు అన్నారు. సోమవారం తిరుమలగిరిలో ఎమ్మెల్యే సామేల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, రాజ్‌గోపాల్‌రెడ్డి, యాదవరెడ్డి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

**అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన మహనీయులు పూలే, అంబేద్కర్‌లు**

**నాగారం :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, బీఆర్ అంబేద్కర్ అని తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ అన్నారు. ఫణిగిరి ఎక్స్‌రోడ్డు వద్ద పూలే, అంబేద్కర్ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే, అంబేద్కర్‌ల విగ్రహాలను నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశంతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, పానుగంటి నర్సింహారెడ్డి, నాతి వీరమల్లు, పసుపులేటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక**

డి.కొత్తపల్లికి చెందిన పలువురు సోమవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో దందోల్ మహేష్, నరహరి, రమేష్, లలిత, రాకేష్, నరేష్‌లతో పాటు మరో 32 కుటుంబాలకు చెందిన కార్యకర్తలు ఉన్నారు.

**మృతుడికి ఎమ్మెల్యే నివాళి**

**అర్వపల్లి :** తిమ్మాపురం గ్రామానికి చెందిన జీడి ప్రవీణ్ గుండెపోటుతో మరణించారు. దీంతో సోమవారం అతడి మృతదేహాన్ని ఎమ్మెల్యే సామేల్ సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, నాయకులు బైరబోయిన మహరాజు, గుడిపల్లి వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

**తిరుమలగిరి :** పెండింగ్ బిల్లులను విడుదల చేయాలనే డిమాండ్‌తో సెక్రటేరియట్ ముట్టడికి హైదరాబాద్ తరలివెళ్తున్న మాజీ సర్పంచ్‌లను, బీఆర్ఎస్ నాయకులను స్థానిక పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, దూపటి రవీందర్, ఆకుల వీరయ్య, కరుణాకర్, దేవా, యాకూబ్‌నాయక్, శోభశ్రీనివాస్, రవీందర్, నరేష్, బాబు తదితరులు ఉన్నారు.

**చివ్వెంల :** పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్‌లో సీఎంను కలిసేందుకు వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, ధరావతు భద్రు నాయక్, పల్లేటి నాగయ్య, భుక్యా నాగు నాయక్ తదితరులు ఉన్నారు.

**నాగారం :** గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని తెలంగాణ సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో చేపట్టిన కార్యక్రమానికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు యారాల నర్సింహారెడ్డి, కుంటపల్లి సుధాకర్, షేక్.నాగుల్‌మీరా, వేర్పుల సాలయ్య, గట్టు నర్సింహారావు ఉన్నారు.

**తుంగతుర్తి :** పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో ధర్నాకు వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.అరెస్టయినవారిలో మాజీసర్పంచ్‌లు యాకు నాయక్, ఈరోజీ, వెంకన్న తదితరులు ఉన్నారు.

**అర్వపల్లి :** తమ పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో సోమవారం మాజీ సర్పంచ్‌లు నిర్వహించ తలపెట్టిన ధర్నా నేపథ్యంలో జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఆ తర్వాత విడుదల చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు ఖమ్మంపాటి కరుణాకర్, కుంభం ఉషారాణినాగరాజు, సుజాతయాదగిరి ఉన్నారు.

**పెన్‌పహాడ్ :** పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచ్‌లు చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లకుండా వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేసినట్లు స్టేషన్ ఇన్‌చార్జ్ ఆంగోతు యాదగిరి అన్నారు. అనంతరం వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు తెలిపారు.

**మద్దిరాల :** పెండింగ్ బిల్లుల విడుదల కోసం చలో సెక్రటేరియట్ నేపథ్యంలో మాజీ సర్పంచ్‌లను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు దామెర్ల వెంకన్న, వెలుగు వెంకన్న, బర్పటి ఉపేందర్, వల్లపు యాకయ్య ఉన్నారు.

**నూతనకల్ :** చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లకుండా మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సర్పంచ్‌ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు తూడి లింగారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పలువురు మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు కొంపెల్లి రాంరెడ్డి, కొప్పెర్ల బాబు తదితరులు ఉన్నారు.

### రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్నకు సన్మానం



గుమ్మడవెల్లిలో చెవిటి వెంకన్న యాదవ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మద్దిరాల :** రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడిగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్‌ను సోమవారం కుక్కడం గ్రామానికి చెందిన పలువురు నాయకులు గుమ్మడవెల్లిలో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముక్కాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, పులుగుజ్జ యాకయ్య, పులుగుజ్జ రాజు, క్రిష్ణ, వల్లపు నరేష్ పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడిగా నియమితులైన డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నను సోమవారం తుంగతుర్తిలో పలువురు నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో తిరుమలగిరి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, టౌన్ అధ్యక్షుడు పేరాల వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మీలాల్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గోడిశాల అంజి గౌడ్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.